ప్రజాశక్తి
శనివారం 28 డిసెంబరు 2024
5
శ్రీకాకుళం

లైంగిక వేధింపులను అరికట్టాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను నిరోధించాలని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో వీధి బాలల భిక్షాటన, మానవ అక్రమ రవాణా, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులపై బాలల సంరక్షణ అధికారులు, మహిళా పోలీసులతో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఫిర్యాదులకు న్యాయం చేయాల్సిన బాధ్యత సంబంధిత యాజమాన్యాలపై ఉందన్నారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. మానవ అక్రమ రవాణాతో ఎంతోమంది అమాయకుల జీవితాలు బలి అవుతున్నాయని తెలిపారు. వీధి బాలల సంరక్షణ కేంద్రాలు గురించి వివరించారు.

ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడతారా?

- ఎయిర్‌పోర్టుకు బలవంతపు భూసేకరణ వద్దు
- జనవరి 6న ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వామపక్ష నాయకులు

అభివాదం చేస్తున్న వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి - పలాస

రాష్ట్ర ప్రభుత్వం కార్గో ఎయిర్‌పోర్టు పేరుతో ప్రజల ఆస్తులను కార్పొరేట్ ఆస్తులుగా మార్చితే సహించేది లేదని వామపక్ష నాయకులు హెచ్చరించారు. కాశీబుగ్గలోని ఒక కళ్యాణ మండపంలో ఎయిర్‌పోర్టు భూసేకరణకు వ్యతిరేకంగా శుక్రవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, చాపర వేణు, వంకల మాధవరావు, సిపిఐ తామాడ సన్యాసిరావు మాట్లాడారు. బలవంతపు భూసేకరణ ఎందుకు చేస్తున్నారో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూలపేట పోర్టు కోసం ప్రభుత్వం సేకరించిన 2,270 ఎకరాల భూమిలో 300 ఎకరాలు కార్గో ఎయిర్‌పోర్టుకు కేటాయిస్తే సరిపోతుందని, ప్రత్యేకించి భూసేకరణ అవసరం లేదన్నారు. మూలపేట పోర్టు సరుకుల రవాణాకు పోర్టులోనే ఎయిర్‌పోర్టు నిర్మించాలని సూచించారు. అభివృద్ధి ముసుగులో ప్రజల ఆస్తులను కార్పొరేట్ ఆస్తులుగా మార్చేస్తున్నారని విమర్శించారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం, శిథిలావస్థకు చేరుకున్న గొట్టాబ్యారేజీ ఆధునీకరణకు రూ.వెయ్యి కోట్లు కేటాయించి చివరి భూములకు నీరు ఇవ్వడం ద్వారా జిల్లాని ముందువరుసలో ఉంచవచ్చన్నారు. వంశధార బ్యారేజీకి నిధులు ఎందుకు కేటాయించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీడి, కొబ్బరి గిట్టుబాటు ధర ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్టు భూసేకరణకు వ్యతిరేకంగా జనవరి ఆరో తేదీన పలాస ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టేందుకు సమావేశంలో నిర్ణయించారు. ఎయిర్‌పోర్టు భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కొమర వాసు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మోహనరావు, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, ఎం.తులసయ్య, ఎ.గున్నయ్య, కె.బాలాజీరావు, రైతుసంఘం మండల అధ్యక్షులు ఎ.పరశురాం, డి.మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి కుల గణనపై సోషల్ ఆడిట్

- సచివాలయాల్లో జాబితాల ప్రదర్శన
- 31వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ
- జనవరి ఆరో తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన
- పదో తేదీన తుది జాబితా విడుదల

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో షెడ్యూల్ కులాల (ఎస్‌సి) జనాభా, వారి వివరాలకు సంబంధించి సోషల్ ఆడిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్‌సి కుల గణన వివరాల జాబితాలను ఈనెల 26వ తేదీ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నారు. పేరు, ఆధార్ నంబరు, పుట్టిన తేదీ, వయసు, ఉప కులం, మరుగుదొడ్డి, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి ఇతర వివరాలు ఇందులో ఉన్నాయి. ఈనెల 31వ తేదీ వరకు సోషల్ ఆడిట్‌లో భాగంగా దీనిపై అభ్యంతరాలను విఆర్‌ఒలు స్వీకరిస్తారు.

జనవరి ఆరో తేదీ వరకు క్షేత్రస్థాయిలో అభ్యంతరాలను పరిశీలించనున్నారు. వీటిని మూడు దశల్లో తనిఖీ చేసి, పౌరుల నుంచి వచ్చిన అభ్యంతరాలను విఆర్ఒ పరిశీలించి వివరాలను ఆర్‌ఐకి నివేదిస్తారని తెలిపారు. వీటిని ఆర్ఐ పున:పరిశీలించి తహశీల్దార్‌కు రికమండ్ చేస్తారని పేర్కొన్నారు. తహశీల్దార్ నివేదికలో వివరాలను పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాలను పోర్టల్‌లో పొందుపరుస్తారని తెలిపారు. వివరాల్లో కచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో 50 మంది వివరాలను ర్యాండమ్‌గా తనిఖీ చేయిస్తారని పేర్కొన్నారు. సోషల్ ఆడిట్‌ను కలెక్టర్, ఆర్‌డిఒలు పర్యవేక్షిస్తారని తెలిపారు. సమగ్ర వివరాల సేకరణ అనంతరం జనవరి పదో తేదీన కుల గణన తుది జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

అవయవాల తరలింపునకు గ్రీన్ ఛానల్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వ్యక్తి అవయవాలను విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు పోలీసులు సకాలంలో తరలించడంలో విజయవంతమయ్యారు. ఇందుకోసం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు చెందిన పోలీసులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. తరలింపు సందర్భంగా రహదారిలో ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే మందస మండలం చెగిడివీధికి చెందిన కొంకి జోగారావు ఈనెల 25న రోడ్డు ప్రమాదానికి గురికావడంతో మెడికవర్ ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి ఈనెల 26న మృతి చెందాడు. మృతుని తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, ఎల్లప్ప అవయవ దానం చేసేందుకు ముందుకు రావడంతో మెడికవర్ ఆస్పత్రి వైద్యులు అతని గుండెతో పాటు ఇతర అవయవాలను భద్రపర్చి రెండు అంబులెన్సుల్లో శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు, అక్కడ్నుంచి విమానంలో హైదరాబాద్, చెన్నైకి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అవయవాలను తరలిస్తున్న వాహనాలకు ఎటువంటి ఆటంకం లేకుండా ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి విజయనగరం, విశాఖపట్నం పోలీసు అధికారులతో మాట్లాడి గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు సకాలంలో చేరుకునేందుకు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎస్‌పి ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ పి.ఈశ్వరరావు ఆధ్వర్యాన పోలీసు సిబ్బంది ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు రెండు ఎస్కార్ట్ వాహనాల్లో అంబులెన్స్ ముందుండి ఎయిర్‌పోర్టు వరకు ఎస్కార్ట్ ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా సురక్షితంగా అవయవాలను పంపేందుకు ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి తీసుకున్న ప్రత్యేక చొరవకు మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ఎస్‌పికి కృతజ్ఞతలు తెలిపారు. అవయవదానంతో మరో ఐదుగురికి పునర్జన్మను ఇచ్చి జోగారావు అమరుడయ్యాడని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ కొనియాడారు. అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పైల.మురళీధర్, గురుగుబెల్లి సందీప్, మెడికవర్ సెంట్రల్ హెడ్ సాగరిక, ఆపరేషన్ మేనేజర్ శివ సురేంద్ర హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఛానల్ ద్వారా తరలిస్తున్న వాహనాలు

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

సుద్దముక్కపై మన్మోహన్ సింగ్

కాశీబుగ్గ మున్సిపాల్టీలోని గాంధీనగర్‌కు చెందిన సూక్ష్మ శిల్పి, స్వర్ణరత్న కొత్తపల్లి రమేష్ ఆచారి సుద్ద ముక్కపై మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రాన్ని చెక్కారు. దానికి వాటర్ కలర్స్ వేశారు. ఇందుకోసం మూడు గంటల సమయం పట్టినట్లు ఆయన తెలిపారు.

- ప్రజాశక్తి, పలాస

మన్మోహన్‌కు సైకత నివాళి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మండలానికి చెందిన సైకత శిల్పి గేదెల హరికృష్ణ సైకత శిల్పం చెక్కి నివాళులర్పించారు.

- ప్రజాశక్తి, ఆమదాలవలస

సూచనలు చేస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

రిక్రూట్‌మెంట్‌కు పక్కా ఏర్పాట్లు

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో భాగంగా శారీరక అర్హత దారుఢ్య పరీక్షలు నిర్వహించే ఆర్మ్‌డ్ పోలీసు రిజర్వు పరేడ్ మైదానంలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక మైదానాన్ని శుక్రవారం పరిశీలించారు. అభ్యర్థుల ప్రవేశం, వెళ్లే మార్గాలను పరిశీలించి, ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు అవసరమైన కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ నిమిత్తం నిర్దిష్టమైన ప్రదేశాలను కేటాయించాలని సూచించారు. ఈవెంట్ల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టంగా నిర్వహించేందుకు అన్నిరకాల పూర్తి ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సదుపాయం, సాంకేతిక పరికరాలు, అవసరమైన మౌలిక వసతులు సమకూర్చుకుని శారీరక దారుఢ్య పరీక్షల నిర్వహణకు ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని సూచించారు. వంద మీటర్లు, 1600 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ ఈవెంట్లకు సంబంధించిన ట్రాక్‌లను పరిశీలించి లోపాలు ఉంటే మరమ్మతులు చేపట్టాలన్నారు. అభ్యర్థుల కోసం వైద్య శిబిరం, మంచినీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎస్‌పి వెంట ఎఎస్‌పి కె.వి రమణ, ఎఆర్ డిఎస్‌పి ఎల్.శేషాద్రి, ఎఒ గోపీనాథ్, సిఐ అవతారం, ఆర్‌ఐ నర్సింగరావు, ఎస్ఐ సందీప్ ఉన్నారు.

హెచ్‌ఐవి నిరోధానికి కృషి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

శ్రీకాకుళం-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిలో హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు సామాజిక బాధ్యతగా పనిచేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. ఎపి సాక్స్, డాప్కూ సహకారంతో విహెచ్‌ఎస్ సిడిసి ప్రాజెక్ట్ ఆస్పైర్ సౌజన్యంతో నగరంలోని ఒక హోటల్‌లో జిల్లాస్థాయి కన్సల్టెంట్ వర్క్‌షాప్‌ను శుక్రవారం నిర్వహించారు. సిపిఎం ఆదిలింగం మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న వారి జీవన ప్రమాణాలు, పరిస్థితులు, కార్యకలాపాలను అంచనా వేయడానికి అన్ని సహకార ఎన్‌జిఒల భాగస్వామ్యంతో ఈ వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిఎల్‌ఒ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లా, ఒడిశాకు సరిహద్దులో ఉన్న ఇచ్ఛాపురం, పాతపట్నం ప్రాంతాల్లో ఉన్న వారికి హెచ్‌ఐవి వ్యాప్తిపై సరైన అవగాహన కల్పించాలని, వారికి అండగా నిలిచేందుకు సరైన ప్రణాళికలు రూపొందిస్తున్న విహెచ్‌ఎస్ ప్రాజెక్టు సిబ్బందికి తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం ట్రైనర్ బిందుమాధవి ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో రెండో పట్టణ సిఐ ఈశ్వరరావు, శ్రీకాకుళం ఎఆర్‌టి మెడికల్ ఆఫీసర్ బొడ్డేపల్లి అప్పలనాయుడు, విహెచ్‌ఎస్ సిడిసి ప్రాజెక్ట్ ఆస్పైర్ జాన్ మత్తయా, లింక్ వర్కర్స్ డిఆర్‌పి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

మరిన్ని వార్తల కోసం
epaper.prajasakti.com

ఖాదీరంగంలో యువతను ప్రోత్సహించాలి

యువజన సర్వీసులశాఖ రాష్ట్ర కమిషనర్ శారదాదేవి

ప్రజాశక్తి - పొందూరు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పొందూరు ఖాదీకి భవిష్యత్ ఉండాలంటే ఖాదీరంగంలో యువతను ప్రోత్సహించాలని యువజన సర్వీసుల శాఖ రాష్ట్ర కమిషనర్ కె.శారదాదేవి అన్నారు. మండల కేంద్రంలో ఖాదీ వస్త్రాలను శుక్రవారం పరిశీలించారు. ఖాదీవస్త్రాల నేతలో ఖాదీ కార్మికుల కళాత్మక నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఖాదీ వస్త్రాలకు ఆదరణ, డిమాండ్ ఉన్నా కార్మికుల సమస్య ఉందని తెలుసుకున్నారు. ఖాదీ రంగలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఖాదీ నేత, వడుకు ప్రక్రియలను ఎఎఫ్‌కెకె సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కామేశ్వర ప్రసాద్, డి.వెంకటరమణ, గాంధీ ఖాదీ భాండారు అధినేత బి.ప్రతాప్ వివరించారు. కార్యక్రమంలో సెట్‌శ్రీ సిఇఒ బి.వి ప్రసాదరావు, మేనేజర్ వి.వి అప్పలనాయుడు ఉన్నారు.

ఖాదీ వస్త్రాలను పరిశీలిస్తున్న కమిషనర్ శారదాదేవి

కుదిరిన వేతన ఒప్పందం

ప్రజాశక్తి - పలాస

రైస్ మిల్లర్ల యాజమాన్యాలు, కార్మికులు మధ్య వేతన ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. రెండేళ్లకోసారి వేతన ఒప్పందం గడువు ముగియడంతో పలుమార్లు జరిగిన చర్చలు విఫలమయ్యాయి. తహశీల్దార్ కార్యాలయంలో యాజమాన్య ప్రతినిధులు, కార్మికులతో తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి శుక్రవారం నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. గతం కంటే 15 శాతం అదనంగా వేతనం పెంచేందుకు అంగీకారం కుదిరింది. చర్చల్లో రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు డోకి రామారావు, కె.వి.గోపాల్, సింధిరి కిషోర్, లేబర్ యూనియన్ అధ్యక్షులు అంబటి క్రిష్ణమూర్తి, బొంపల్లి సింహాచలం, కార్మికులు పాల్గొన్నారు.

మలేరియా నియంత్రణకు చర్యలు

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో మలేరియా, డెంగి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బి.మీనాక్షి తెలిపారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సంస్థ అందజేసిన 50 ఫాగింగ్ యంత్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యంత్రాలను జిల్లాలోని అన్ని పిహెచ్‌సిల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. వీటి ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో మలేరియా నివారణ అధికారి పి.వి సత్యనారాయణ, అదనపు వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డెమో ఎల్.శ్రీకాంత్, రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి కె.వి.ఎస్.ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫాగింగ్ యంత్రాలను ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ మీనాక్షి

అగ్నివీర్ వాయు ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

భారత వాయుసేనలో అగ్నివీర్ వాయు ఉద్యోగాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సెట్‌శ్రీ సిఇఒ బి.వి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, పదో తరగతి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల నుంచి 2025 జనవరి 7 నుంచి 27వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 2005 జనవరి ఒకటో తేదీ నుండి 2008 జూలై ఒకటి మధ్య పుట్టిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ పరీక్షకు మూడు రోజుల ముందు అర్హత పరీక్ష అడ్మిట్ కార్డులు అభ్యర్థుల వ్యక్తిగత ఈ-మెయిల్‌కు వస్తాయని తెలిపారు. మరిన్ని వివరాలకు భారత వాయుసేన వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ANDHRA PRADESH EDUCATIONAL WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION SRIKAKULAM.

e-procurement Short Tender Notice

NIT No. 2-5/EE/DB/SKLM/2024-25, Dt. 27-12-2024

Tender invited for the Works i.e. "Providing Special Repairs to APSW Res.Schools at Tamarapalli, Duppalavalasa, Nandigama and Pathapatnam (4Nos) in Srikakulam District"

Further details can be obtained from the O/o the **Executive Engineer, APEWIDC, Srikakulam** and viewed at **https:// tender.apeprocurement.gov.in** or Phone No.**9490346222**

Yours Faithfully

Sri K. D.V.N. Murthy, B.Tech.,
Executive Engineer, A.P.E.W.I.D.C., Srikakulam.

IN THE HONOURABLE COURT OF THE JUDICIAL FIRST CLASS EXCISE MAGISTRATE AT SRIKAKULAM
D.V.C.17/2023

Between:- **Konchada Yamini @ Patnana Yamini @Aswini** ......Petitioner
And:-
Konchada Gowrimanikanta & others ......Respondents

To,
R-3. Konchada Tirumalarao (died) residing at Mangali Street, main road, Gandhi mandapam Sompeta town and mandal Srikakulam district.
R-4.Konchada Sairam, S/oTirumalarao, residing at Mangali Street, main road, Gandhi mandapam Sompeta town and mandal Srikakulam district.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల పిటిషన్‌లో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 30-12-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు పిటిషన్ మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
పి.యస్ గాంధీ, న్యాయవాది, శ్రీకాకుళం.

IN THE HON'BLE COURT OF THE SENIIR CIVIL JUDGE, SOMOETA
O.S.11/2024

Between:-
Union Bank Of India, Kasibugga, Represented by its Chief Manager, ...Plaintiff
And:
M/s, Rama Durga, PVC Pipe, Manufacturing Co., represented by its Proprietor Nakka Premakumar and another .....Defendants

NOTICE

D.2: Nakka Bhavani, W/o Prakasa Rao, Aged 64 years , Home Maker,Resident of Tilak Nagar, Kasibugga,Town & Post, Palasa Mandal,Srikakulam District.

Please take notice that the above named plaintiff herein filed the above suit against you for recovery of Rs.20,45,106/- with subsequent interest etc. before the above court, and it stands posted to **30-12-2024 at 10:30 A.M.** for your appearance, You are required to appear before the court either in person or through our Advocate on that day, failing which the matter will be decided as per law.

// BY ORDER //

RATNALA SRINIVASA RAO
K. RAJANI KUMAR
ADVOCATES, PALASA, SRIKAKULAM.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.P. 21/2024

Between:
Keerthi Balakrishna ......Petitioner
And: **Pinninti Eswararao& Others** ......Respondents

To,
R-1. Pinninti Eswararao@Shiva, S/o Venkataramana, aged about 45 years, Business, R/at Door No.1-1, Kalisetti Street, Bejjipuram village, Laveru Mandalam, Srikakulam District. Ph: 9848246466.
R-2. Kuna Raja Rao, S/o late Suryanarayana, Age 63 Years, R/at Door No.3-1, Gudi Veedhi, 7road Junction, Srikakulam, Town and Srikakulam District.
R-3. Paidisetti Kameswara Rao, S/o Venkata rao, aged about 47 years, Business, R/at Door No.1-13, Balaga Road, RIMS Hospital, Srikakulam town and District.
R-4. Singuru Tagoor, S/o Venkatarao, aged about 50 years, Business, R/at Door No.0-1, Kinthali petrol Bunk, Kinthali Village, Ponduru Mandalam and District.
R-5. Nadiminti Kannamnaidu, S/o Rajeswara rao, aged about 42 years, Business, R/at Door No.2-1, Budumuru center and Budumuru village, Laveru Mandalam and Srikakulam District.
R-6. Majji Venkataramana, S/o Janaki Rao, aged about 42 years, Business, R/at Door No.33-1, Gujarathi peta, Opp:Coco-cola Godown, Srikakulam Town and District.
R-7. Konchada Bhahmam, S/o Late Yerrayya, aged about 50 years, cultivation, R/at Door No.40-1, Main Street, Rapaka Village, Ponduru Mandalam and Srikakulam District.

Please take notice that the above matter is posted on Dt 06-1-2025 for your appearance. You are hereby directed to appear before the Hon'ble Court on **Dt.06-01-2024 at 10.30 A.M.** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

// By Court Order //

A. RAMBABU
ADVOCATE ,SRIKAKULAM.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
S. O. P 13/2024

Between:
1. Baratam Venkata Ramanamma, w/o. Satyanarayana, household duties, aged 70 years, Residing at Bhyri Village, Gara Mandalam, Srikakulam District,.
2. Gudla Prameela, W/o. Surya Prakasha Rao, household duties, aged 64 years, Residing at Flat No. S-1, Third floor, Lakshmi Simhadri Apartments, Women's College Road, Srikakulam Town, Mandalam and District,.
3. Baratam Jaya Lakshmi, W/o. Venkata Ramana Murty, household duties, aged 60 years, Residing at G.T.Road, Srikakulam Town and District.
4. Malla Rama, W/o. Sarveswara Rao, household duties, aged 58 years, residing at Sompeta Village and Mandal, Srikakulam District.
5. Talasu Naga Raju, S/o. late Krishna Rao, business, aged 60 years, residing Dr. NO.13-2-54/B, Subhadra Nagar, Kasibugga Village, Palasa mandal, Srikakulam District.
6. Talasu Bhima Raju, S/o. late Krishna Rao, business, aged 59 years, rest
7. Jami Usha Rani, D/o. late Krishna Rao, household duties, aged 55 years, rest do.
8. Potnuru Suresh, S/o. Sashibhushana Rao, business, aged 52 years, Meliaputti Village and Mandal, Srikakulam Dt.
9. Potnuru Ramesh, S/o. Sashibhushana Rao, business, aged 51 years, rest
10. Penta Rama Devi, D/o. Sasibhushana Rao, household duties, aged 50 years, rest do.
11. Potnuru Naveen Kumar, S/o. Sashibhushana Rao, business, aged 43 years, rest do. .....petitioners.
And:-
And:-
Kotak Mahindra Bank, Srikakulam Branch rep. by its Branch Manager - Respondent.

PUBLIC NOTICE

పై నంబర్ సక్సెషన్ ఓపిలో జామి చిన్న కామేశం మరణానంతరము పైన తెలిపిన పిటిషనర్లు మాత్రమే వారసులుగాయున్నారు. అందుకొరకు సక్సెస్ సర్టిఫికెట్ కు శ్రీకాకుళం గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో దాఖలు చేసుకున్నారు.కావున జామి చిన్న కామేశంకు ఇంకెవరైనను వారసులు ఉన్నను **తేదీ 30-12-2024న ఉ॥ 10:30 లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలో తెలియజేయవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించడం అగును

గుడ్ల శంకరరావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్ : 9247626633

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి- పలాస

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులను పూర్తిస్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుంచి 19 వినతులు స్వీకరించారు. ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఎస్‌పి ఆదేశించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న జెడి శ్రీనాథస్వామి

సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవసరం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

విద్యార్థి దశ నుంచే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని వ్యవసాయశాఖ జెడి శ్రీనాథస్వామి అన్నారు. శ్రీకాకుళం మండలం మన్యపుట్టపేటలో శుక్రవారం నైరా వ్యవసాయ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ (జాతీయ సేవా పథకం) యూనిట్-1,2 యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నైరా వ్యవసాయ కళాశాల ఎడి డా. ఎం. భరతలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌ఎస్‌ఎస్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామీణ అభివృద్ధితోనే దేశ ప్రగతి ముడిపడి ఉందన్నారు. వ్యవసాయశాఖ ఎడి రవణి మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాల్లో సమస్యలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డి.చిన్నం నాయుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.రాజేంద్ర ప్రసాద్, ఎ. ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పాల రైతులు

పాల సేకరణ ధరను పెంచాలి

గార: రైతులకు పాల ధర కోత పెట్టి డెయిరీ ఆస్తులను లూటీ చేస్తున్న డెయిరీ యాజమాన్యానికి మద్దతుగా పాల రైతుల సంతకాలు పెట్టిద్దని ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం నాయకులు పొందూరు చంద్రరావు, వెలమల రమణ రైతులను కోరారు. సతివాడ బల్క్ మిల్క్ సెంటర్ వద్ద పాల రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డెయిరీ తగ్గించిన పాల ధర వెంటనే పెంచాలని, రైతులకు ఇవ్వాల్సిన బోనస్ ఇవ్వాలన్నారు. డెయిరీ డబ్బులు దారి మళ్లించి డెయిరీ ఆస్తులను లూటీ చేస్తున్నారని, డెయిరీ అభివృద్ధిలో కీలకమైన రైతులకు న్యాయంగా ఇవ్వాల్సిన ధర తగ్గించి రైతుల శ్రమను దోసుకుంటున్నారన్నారు. న్యాయమైన పాల ధర కోసం భవిష్యత్‌లో జరిగే పోరాటాలకు కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో లడ్డు కృష్ణమూర్తి, గోరు కొర్లయ్య, చల్ల రమణ, సత్యనారాయణ, జనార్ధన, గణపతిరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయకుమార్

ఘనంగా 130వ వార్షికోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురానికి సమీపంలో ఉన్న జయంతిపురంలో ఆంధ్రా బాప్టిస్ట్‌లో రెవరెండ్ లుకానంద్ ఆధ్వర్యంలో కెనడియన్ బాప్టిస్ట్ మిషన్ స్థాపించి 130 ఏళ్ల సందర్భంగా వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోంపేట నుంచి బిషప్ రెవరెండ్, డా అబ్రహం కొత్తపల్లి, బిషప్ రెవరెండ్ డా ఎజ్రా, ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి ఇచ్ఛాపురం అధ్యక్షులు ప్రత్తి విజయకుమార్ ప్రసంగించారు. కెనడా నుంచి మిషనరీ ముందుగా జయంతిపురం వచ్చి సేవా కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. సోంపేట పట్టణంలో ఈద్ పురం గ్రామంలో ఉండి ఇచ్ఛాపురం చుట్టుప్రక్కల గ్రామాల్లో సేవా కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. కార్యక్రమములో ఎపిపి ఫెడరేషన్ స్టేట్ కో-ఆర్డినేటర్ ప్రత్తి అన్వేష్, పాస్టర్ బిమో బెహరా, ఏలీయా, పీసా దాసు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఏడు గంటలు శ్రమించి.. మూడు సర్జరీలు



శ్రీకాకుళం: అత్యంత ప్రమాద కరమైన మెదడుకు సంబంధించిన ఆపరేషన్‌ను ఏడు గంటల పాటు మూడు సర్జరీలు చేసి ఓ ప్రాణాన్ని నిలబెట్టిన ఘనత డాక్టర్ లక్ష్మీనారాయణ సూపర్ స్పెషాలిటీ అధినేత ప్రముఖ న్యూరోసర్జన్ గ్రేడ్-4 సబ్ అరక్నాయిడ్ హెమరైజ్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించి ఓ ప్రాణాన్ని కాపాడారు. సంతబొమ్మాళి మండలానికి చెందిన రామారావు బిపి, తలనొప్పి, మెడనొప్పి, వాంతులతో బాధపడుతూ మత్తులోకి వెళ్లిపోయాడు. మెడ పూర్తిగా వాచిపోయింది. అత్యంత ప్రమాదకరమైన మెదడుకు సంబంధించిన వ్యాధితో దీనిపై పలు ఆస్పత్రులకు వైద్యం నిమిత్తం వెళ్లినా అది బాధపడుతున్న ఈయనకు డాక్టర్ పైల లక్ష్మీనారాయణ మూడు న్యూరో సర్జరీలు ఏడు గంటల పాటు నిర్వహించి ప్రాణాలు కాపాడారు. వంద మందిలో 70 నుంచి 80 మంది ఈ వ్యాధితో బాధపడేవారని, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ ఆపరేషన్‌ను డాక్టర్ పైల లక్ష్మీనారాయణ నిర్వహించిన తర్వాత ఆయన మూడో రోజు నుంచే తినడం, నడవడం కొంతమేరకు మామూలు స్థితికి చేరుకోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పైల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మెదడు, వెన్నుపూస, పక్షవాతంతో బాధపడేవారు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా శ్రీకాకుళంలో డేఅండ్ నైట్ జంక్షన్ వద్ద ఉన్న తమ ఆస్పత్రి వద్దే చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. ఆపరేషన్లకు అవసరమైన పరికరాలు, వైద్య సహాయకులు, సిబ్బంది తమ వద్ద ఉన్నట్లు పేర్కొన్నారు.

తగ్గిస్తామని కరెంట్ ఛార్జీల పెంపు

పలాస : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు తదితరులు

టెక్కలి రూరల్ : వినతిపత్రం అందజేస్తున్న తిలక్

శ్రీకాకుళం : వినతిపత్రం అందిస్తున్న ఎం.వి పద్మావతి తదితరులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఎన్నికల ముందు కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత ఛార్జీలు పెంచి ప్రజలను మోసం చేశారని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవి పద్మావతి అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా వైసిపి ఇచ్చిన పోరుబాట పిలుపు మేరకు శ్రీకాకుళం నగరంలోని స్థానిక ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ప్రజలపై దుర్మార్గంగా రూ.15,485 కోట్ల భారం మోసం దుర్మార్గమన్నారు. కరెంట్ ఛార్జీల పెంపుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఉందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఛార్జీలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఎపిఇపిడిసిఎల్ కృష్ణమూర్తికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంధవరపు సూరిబాబు, అంబటి శ్రీనివాసరావు, గొండు కృష్ణమూర్తి, సాధు వైకుంఠరావు, ఎన్ని ధనంజయరావు, పీస శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పలాస: విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయం వెనక్కు తీసుకోవాలని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసిపి రాష్ట్ర వ్యాప్త ధర్నాలో భాగంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో మాజీమంత్రి సిదిరి చంద్రబాబుపై పోరుబాట పాదయాత్ర విస్తృతంగా ధర్నా నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నాకు మంత్రి కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆయన బైఠాయించారు. 15 వేల అన్నారు, విద్యుత్ ఛార్జీలు పెంచనన్నారు చంద్రబాబు అంటూ పాటలు పాడుతూ చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. అనంతరం విద్యుత్ శాఖ ఎడికి వినతిపత్రం అందించి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంచమన్న చంద్రబాబు ఈ ఏడాది నవంబర్ నెలలో రూ.6,07286 కోట్లు, డిసెంబర్‌లో 9,41250 కోట్లు పెంచి ఆరు నెలల కాలంలో ప్రజలపై చంద్రబాబు మోయలేని భారం మోపారన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చలేని చంద్రబాబు కొత్తగా బాదుడే బాదుడు అనే కొత్త పథకం తీసుకువచ్చి ప్రజల నడ్డివిరుస్తున్నారన్నారు. వైసిపి హయాంలో తీసుకువచ్చిన ప్రాజెక్టులు, పోర్టులు ప్రైవేటు పరం చేస్తూ, రాష్ట్రాన్ని చంద్రబాబు అమ్మకానికి పెడుతున్నారని విమర్శించారు. బాదుడే బాదుడు పోవాలంటే చంద్రబాబు పోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పైల చిట్టి, ఉంగ సాయి, డొక్కరి దానయ్య, ఉప్పరపల్లి ఉదయకుమార్, పాలిన శ్రీనివాస్, శిష్టు గోపి, పి.హరి, బి.బుజ్జి, బి.ఆనంద్, మధుకేశ్వరరావు, బోర చంద్రకళ, బమ్మిడి సంతోష్, కొర్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిరూరల్: టిడిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని టెక్కలి వైసిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ డిమాండ్ చేశారు. స్థానిక ఇందిరాగాంధీ జంక్షన్ నుంచి ఎలక్ట్రికల్ డిఇఇ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం విద్యుత్ శాఖ డిఇఇ జి.శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, ఎంపిపిలు నడుపూరు శ్రీరామ్మూర్తి, రోణంకి ఉమామహేశ్వరరావు, సత్తారు సత్యం, అట్ల రాహుల్ కుమార్, వసంతరావు కిరణ్, రామారావు, సంపతిరావు హేమ సుందరరాజు, హనుమంతు వెంకటేశ్వరరావు, బాగాది రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నరసన్నపేట: కూటమి ప్రభుత్వం కరెంట్ ఛార్జీల పెంపును ఖండిస్తూ నరసన్నపేటలో వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, నాలుగు మండలాల పరిధిలోని ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులతో కలిసి నిరసన తెలుపుతూ భారీ ర్యాలీగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి విద్యుత్‌శాఖ ఎడిఇ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేశారు.

ఆమదాలవలస: పేద ప్రజలపై వేసిన విద్యుత్ ఛార్జీల భారాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరుబాట కార్యక్రమాన్ని వైసిపి నాయకులతో కలిసి నిర్వహించారు. ప్రధాన రహదారి గుండా లక్ష్మీ నగర్ వీధిలో నున్న విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎఇ జి.రామారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లి వెంకట గోపాలకృష్ణ, ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, వైసిపి నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఖండాపు గోవిందరావు, గురుగుబిల్లి శ్రీనివాసరావు, దుంపల శ్యామ్ పాల్గొన్నారు.

రణస్థలం: మండల కేంద్రంలో కరెంటు ఛార్జీల బాదుడుపై వైసిపి పోరుబాట, నిరసన ర్యాలీ ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రామతీర్థాల కూడలి నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎఇ జి.తిరుపతిరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గ ఎంపిపిలు, జడ్ పిటిసిలు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా విభాగం అధ్యక్షులు, వైస్‌ఎంపిపిలు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం: నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ ఛార్జీల బాదుడుపై వైసిపి పోరుబాట మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యుత్ వినియోగదారులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రదీప్, తల సూర్యం, తూలుగు ప్రవీణ్, పోలకి రేణుక, ఐదు మండలాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

నరసన్నపేట : ర్యాలీ నిర్వహిస్తున్న కృష్ణదాస్ తదితరులు

రణస్థలం : ర్యాలీ నిర్వహిస్తున్న కిరణ్‌కుమార్ తదితరులు

ఆమదాలవలస : ర్యాలీ నిర్వహిస్తున్న రవికుమార్ తదితరులు

పాతపట్నం : వినతిపత్రం అందజేస్తున్న రెడ్డి శాంతి, నాయకులు

దళిత కాలనీ సందర్శన

ప్రజాశక్తి- కొత్తూరు

మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీని శుక్రవారం టిడిపి నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, స్థానిక టిడిపి నాయకులు టొంపల వెంకటరావు, లోపింటి గౌరమ్మ, కాయల చిన్నమ్ముడు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈయనతో పాటు టిడిపి నాయకులు శమ్మాన ఉదయ్, వడమ జవరాజు, వెలుగు లక్ష్మి నారాయణ, బసవల వసంతరావు, టొంపల అనంత్, టొంపల పద్మావతి, సుంకు గణేష్ ఉన్నారు.

సిమెంట్ రోడ్డును పరిశీలిస్తున్న రామ్మూర్తి తదితరులు

గుమ్మడాంలో అభివృద్ధి పనులు

లావేరు: మండలంలోని గుమ్మడాం పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పంచాయతీలోని వేణుగోపాల పురం, నగంపాళెం, వాళ్లేపేట తదితర గ్రామాల్లో పల్లెపండగ నిధులు సుమారు రూ.25 లక్షలతో ఆయా గ్రామాల్లో సిమ్మెంట్ రోడ్ల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. యువ నాయకుడు మజ్జి రామూర్తి అధ్యర్యంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అన్ని గ్రామాల్లో సిమ్మెంట్ రోడ్లు, కాలువల నిర్మాణమే లక్ష్యంగా ఎమ్మెల్యే, ఎంపీ, టిడిపి మండల అధ్యక్షుడు ముప్పుడి సురేష్ కృషి చేస్తున్నట్లు చెప్పారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణ

పలాస: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో వివిధ రకాలైన సేవలు అందిస్తున్న వారికి, ఎన్‌ఎస్ డిసి ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్‌తో పాటు అర్హత పొందిన వారికి హోమ్ ట్రయాంగిల్ ఫ్లాట్‌ఫారం ద్వారా ఆన్‌బోర్డ్ చేసి జీవనోపాధి కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన ప్లంబర్లు, పెయింటింగ్, కార్పెంటర్లు, ఎలక్ట్రిషియన్లు, ఎసి, గీజర్, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్‌మిషన్ రిపేరీ, బ్యూటీషియన్ (పురుషులు, స్త్రీలు) ఈనెల 28 నుంచి 31వ తేదీలోపు మెప్మా కార్యాలయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసుబుక్, పాన్ కార్డు జిరాక్స్‌లను తీసుకెళ్లి తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

నేడు పాలవలస రైల్వే గేటు మూసివేత

పాలవలస రైల్వేగేటు

సోంపేట: మండలంలోని బారువ, మందస రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న పాలవలస రైల్వే గేటును శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మూసి వేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. సోం పేట, హరిపురం వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై ఉన్న స్లీపర్ల మరమ్మత్తుల నిమిత్తం గేటు మూసివేస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో పిఎంపి సేవలు

మాట్లాడుతున్న వైద్యులు శ్రీధర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

గ్రామీణ ప్రాంతాల్లో పిఎంపిలు అందిస్తున్న సేవలు అభినందనీయమని జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్, హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) 62వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు స్థానిక తోటపాలెం రోడ్డు నందు తన్మయి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు వండాన శిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ పిఎంపిలు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రథమచికిత్స అందించుటలో ప్రధాన భూమిక పోషిస్తున్నారన్నారు. అలాగే గ్రామీణ వైద్యుల శిక్షణ మధ్యలోనే నిలిచిపోవడం బాధాకరమన్నారు. ముందుగా పిఎంపి వ్యవస్థాపకులైన ఆర్.కె.భరద్వాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వండాన శిమ్మన్న, కార్యదర్శి నక్క లక్ష్మీనారాయణ, ట్రెజరర్ కె.జనార్దనరావు, ఉపాధ్యక్షులు ఆదినారాయణ, జాయింట్ సెక్రటరీ చిన్నాల రాములతో పాటు 62 ఏళ్లుదాటిన పిఎంపిలకు సన్మానం చేశారు. అనంతరం జరిగిన నూతన వైద్య విధానాలపై మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బుడుమూరు అన్నాజీ, డా.అన్నెపు శివప్రసాద్, డా.పైల మురళీధర్, డా.అనిరుద్, డా.రాజేష్, డా.శ్యామ్ ప్రసాద్ వంశీ, డా.ప్రశాంత్ తో పాటు అధిక సంఖ్యలో పిఎంపిలు, ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

నివగాం ఆర్‌టిసి కాంప్లెక్స్ లీజు రద్దు చేయాలి

ప్రజాశక్తి- కొత్తూరు

నివగాం ఆర్‌టిసి కాంప్లెక్స్ లీజు రద్దు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అన్నారు. మండలంలో నివగాం గ్రామ పంచాయతీ కేంద్రంలో ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం 1995లో నిర్మించిన కాంప్లెక్స్‌ను పదేళ్ల ప్రైవేటు వ్యక్తులకు ఆర్‌టిసి అధికారులు లీజు మంజూరు చేయటం అన్యాయన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.రవిచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా-ఒడిశా రాష్ట్రాలకు సరిహద్దు గ్రామంలో ప్రజలకు, ప్రయాణికులకు విలువ లేకుండా చేయటం దుర్మార్గమని, కొత్తూరు నుంచి పలాస, పలాస నుంచి మాతల బస్సులు నడుపుతున్నారని, ప్రైవేటు బస్సులు, ఆడిశా ఆర్‌టిసి బస్సులు వస్తుంటాయని, ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు వేచి ఉండే ప్రభుత్వ కాంప్లెక్స్‌ను జిల్లా ఆర్‌టిసి అధికారులు పదేళ్లలీజుకు ఇవ్వడాన్ని తక్షణమే ఉపసంహ రించుకోవాలనిన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రసాద్ తదితరులు

కాంప్లెక్స్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని, నివగాం పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే కాంప్లెక్స్‌ను స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని అధికారులు ఇచ్చిన లీజు రద్దు చేసి కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలు మద్దతుతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలవెల్లి రాంబాబు, పూర్ణచంద్ర పట్నాయక్, బి.చిన్నారావు, సత్యాలు, రాజు, అప్పలరాజు, అక్కులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో సమస్యల పరిష్కారం

మాట్లాడుతున్న తహశీల్దార్ మోహన్

ప్రజాశక్తి- కవిటి

రెవెన్యూ సదస్సులతో ఎప్పటినుంచో పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహశీల్దార్ మురళీ మోహన్ అన్నారు. మండలం కొజ్జిరియాలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులు వినియోగించుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది రైతుల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఉప తహశీల్దార్ ఎం.కృష్ణమూర్తి, ఆర్ఐ కె.రమణమూర్తి, సర్వేయర్ మల్లికార్జున పాణిగ్రాహి, విఆర్ఓ శ్రీను, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలోని వైపర్తలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సర్వేయర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని అదేవిధంగా రేషన్ కార్డులు, కొత్తవి దరఖాస్తు చేసుకోవాలన్నా, పేర్లు మార్చుకోవాలన్నా ఈ సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో విఆర్ఓ శ్రీనివాసరావు, సచివాలయ సర్వేయర్ రాంబాబు, నీటి సంఘం డైరెక్టర్ యందవ అప్పలనాయుడు, టి. బెనర్జీ, రైతులు పాల్గొన్నారు.

పలాస: గ్రామాల్లో వార్డుల్లో జరిగే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కల్యాణ చక్రవర్తి అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వవార్డు శివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు భూ సమస్యలపై వినతులు అందించారు. కార్యక్రమములో సర్వేయర్ గిరి, విఆర్ఓలు ఖగేశ్వర నాయుడు, సింహాచలం, అప్పలస్వామి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రహదారి అవస్థలు

- దమ్ముమడిని తలపిస్తున్న రోడ్డు
- నడిచి వెళ్లేందుకు కూడా వీల్లేని దుస్థితి

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని బట్టుపాళెం నుంచి గురుగుబిల్లి మీదగా మండల కేంద్రం లావేరుకు వెళ్ళే రహదారి నరకాన్ని తలపిస్తుంది. చినుకుపడితే ఆ గ్రామస్తులకు పాట్లు తప్పడం లేదు. ఆదపాక వెంకటాపురం రోడ్డు నుంచి గురుగుబిల్లి వరకు వెళ్లే రోడ్డు మొత్తం బురదతో దమ్ముమడిని తలపిస్తుంది. దీంతో ఆ గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే బురదతో చిత్తడిగా మారి వాహనాలు వెళ్లడానికి కూడా అవస్థలు పడుతున్నారు. కనీసం నడిచి వెళ్లడానికి కూడా బురదతో ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కార్యాలయాలు, ఆస్పత్రి తదితర పనులపై వెళ్లే వారితో పాటు పాఠశాలలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు నరకాన్ని చూస్తున్నారు. ప్రభుత్వాలు మారినా తమ గ్రామాల తలరాతలు మారలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రహదారి లేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని, తాము చదువు కోవడానికి వెళ్లేందుకు కూడా రహదారి సౌకర్యం లేకపోతే ఇంకా తాము ఎలా అభివృద్ధి చెందుతామని విద్యార్థులు కిల్లన రమేష్ యాదవ్, రాము, శ్రీను తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రావడానికి కూడ అవకాశం లేదని వారంతా వాపోయారు. ఈ రహదారి గుండా దాదాపుగా 15 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల అల్పపీడన ప్రభావంతో పడిన చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారడంతో బట్టుపాళెం గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారిని పరిశీలించి బిటిరోడ్డు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా ఉన్న రహదారి

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- నందిగాం

మండలం లట్టిగాం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. పలాస వైపు నుంచి టెక్కలి వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఒడిశా రాష్ట్రం బాసుదేవ పేటకు చెందిన అజయ్ కుంద బెహరా స్విగ్గి సంస్థలో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. ఈయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ ఆయన అపస్మారక స్థితికి చేరుకోవడంతో టెక్కలి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు నందిగాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులను బైండోవర్ చేస్తున్న తహశీల్దార్

నాటుసారాతో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి- సోంపేట

పది లీటర్ల నాటుసారా ప్యాకెట్లను తరలిస్తుండగా శుక్రవారం ఇద్దరు నిందితులను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ కె.బేబీ తెలిపారు. నాటుసారా అరికట్టే చర్యల్లో భాగంగా నిర్వహిస్తున్న సోదాల్లో కొర్లం గ్రామ సమీపంలో పదిలీటర్ల నాటుసారా ప్యాకెట్లతో ఇద్దరు నిందితులను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే పాత కేసుల్లో 11మంది నిందితులను మందస తహశీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఆమె తెలిపారు.

నరసింహమూర్తిని పరామర్శించిన చైర్మన్ గిరిబాబు

మున్సిపల్ చైర్మన్ పరామర్శ

పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి అంతరకుడ్డ గ్రామానికి ఆయన గౌనప నరసింహమూర్తి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు డబ్బీరు నాగు, పద్మ త్రిలోచన, అట్టాడ మాధవరావు, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, పాలవలస వైకుంఠరావు, బి.మధు తదితరులున్నారు. అలాగే కాశీబుగ్గ 21 వార్డు కౌన్సిలర్ పప్పల ప్రసాద్ తండ్రి పప్పల మోహనరావు శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతికి చైర్మన్ సంతాపం తెలిపారు. ఆయనతో సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు, అంబటి ఆనంద్, అజయ్, అవిస్ రమణ తదితరులున్నారు.

సిఐటియు నాయకులపై కేసు కొట్టివేత

శ్రీకాకుళం లీగల్: అరబిందో ఫార్మా కంపెనీలో సిఐటియు నాయకులపై పెట్టిన కేసును ఎక్సైజ్ మేజిస్ట్రేట్ శుక్రవారం కొట్టివేశారు. 2016లో పైడి భీమవరంలో గల అరబిందో ఫార్మా కంపెనీలో వర్కర్స్ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు కె.గురునాయుడు, ఎస్. సీతారామరాజుతో పాటు మరో ఎనిమిది మందిపై పెట్టిన కేసు నేరం రుజువు కాకపోవడంతో కొట్టివేశారు. అరబిందో యాజమాన్యం నాయకులపై ఐపిసి సెక్షన్ 342, 427, 323, 552, 448, రెడ్‌విత్-34 ఐపిసి సెక్షన్ల కింద జెఆర్ పురం పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసు 2024లో విచారణకు రాగా సాక్షులను విచారించి శుక్రవారం తీర్పు చెప్పారు. నేరం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేశారు. నిందితుల తరుపున న్యాయవాది దుంపల రమణారావు వాదించారు.

మన్మోహన్‌సింగ్ మృతి తీరనిలోటు

కోటబొమ్మాళి : మన్మోహన్‌సింగ్‌తో అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు (ఫైల్)

ఆమదాలవలస : చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న వెంకటరమణ

కోటబొమ్మాళి: మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి బాధాకరమని, దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటన్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేసిన ఆర్థిక సంస్కరణల నుంచి ప్రధానమంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే మండలంలో కాంగ్రెస్, టిడిపి, వైసిపి నాయకులు మన్మోహన్‌సింగ్ ఆత్మకు శాంతి కాలగాలని సంతాపం వ్యక్తం చేశారు.

పలాస: ఆర్థిక సంస్కరణల రూపకర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక ఆర్థిక సంస్కంణలకు ఆయన పునాది వేశారని గుర్తు చేశారు. ఆర్థిక సరళీకరణ విధానం, హక్కులతో కూడిన సంక్షేమ విధానం కోట్లాది భారతీయుల జీవితాలను మార్చివేశాయని చెప్పారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, కృష్ణారావు, శంకర్, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గొప్ప ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూడి కిరణ్ కుమార్ అన్నారు. పట్టణంలో ప్రజాప్రస్థాన విజయ వాటిక వద్ద మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. పట్టణంలోని ఆమె స్వగృహంలో మాట్లాడుతూ దేశం మంచి ఆర్థిక వేత్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొత్స వెంకటరమణ పట్టణంలోని రామ మందిరం కూడలి వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దాలయ్య, రావాడ వెంకటరావు, బస్వా శ్రీధర్, విజయ్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు మన్మోహన్ మరణం దేశానికి తీరనిలోటని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

టెక్కలి: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం నాయకులు దూసి ఆంధ్ర స్టాలిన్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే దేశం మంచి ఆర్థిక తత్వవేత్తని కోల్పోయిందని సుదర్శన థియేటర్ యజమాని, మాజీ నీటి సంఘ అధ్యక్షులు సత్తార్ వెంకటరమణ అన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ జిల్లా నాయకులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, మాజీ ఎంపీ డాక్టర్ కిల్లి కృపారాణి, డాక్టర్ రామ్ మోహనరావు, కోత మధుసూదనరావు, పొట్నూరు ఆనందరావు, టిటిజె గుప్త తదితరులు మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

పలాస : మన్మోహన్ సింగ్‌కు నివాళ్లర్పిస్తున్న శిరీష

ఇచ్ఛాపురం : నివాళ్లర్పిస్తున్న కిరణ్‌కుమార్ తదితరులు

కొత్తూరు: మండలంలోని పాత పొన్నుటూరు మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందవరపు రాజేష్, సంతోష్ కుమార్, సౌజన్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

యువత అవకాశాలు అందిపుచ్చుకోవాలి

ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న ఉపాధి అవకాశాల పోటీల్లో ఎంతో ప్రాధాన్యత కలిగిన క్రీడల్లో యువత రాణించి అవకాశలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన రవికుమార్‌ను రాష్ట్ర క్రీడా రంగానికి చెందిన ప్రముఖులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధితో పాటు పరిశ్రమలను స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడుతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వివిధ కళాశాలలతో పాటు పాఠశాలల్లోని విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యత సాధించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలు రంగాలకు చెందిన క్రీడాకారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

విప్‌కు వినతిపత్రం అందజేస్తున్న శేఖర్

బెల్లుపడ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బెల్లుపడా కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు ఎస్.శేఖర్ విప్ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బెందాలం అశోక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అలాగే లొద్దపుట్టి గ్రామం వద్ద ఉన్న తులసమ్మ గుడి వద్ద నుంచి ఇచ్ఛాపురం వరకు గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్లుపడా కాలనీ వద్ద ప్రభుత్వ స్కూళ్లు ఉన్నాయని ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై విప్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న మోహన్ త్రినాథ్

'గేట్'పై విద్యార్థులకు అవగాహన

టెక్కలి రూరల్: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న 700 మంది విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ సంస్థ ప్రతినిధి మణి మోహన్ త్రినాథ్ గేట్‌పై అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గేట్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంక్ వచ్చిన అభ్యర్థులకు ఐఐటి, ఎన్ఐటి, యూనివర్శిటీల్లో స్టైఫండ్‌తో కూడిన ఎంటెక్ చదువుటకు, కేంద్ర ప్రభుత్వ అదీనంలో ఉన్న కంపెనీల్లో ఉద్యోగాలు సాధించుటకు అవకాశం ఉందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు గేట్ పరీక్ష రాసి ఉన్నత విద్యాభ్యాసం చేయాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, కెరీర్ గైడెన్స్‌సెల్ ఇన్‌ఛార్జి డాక్టర్ డి.యుగంధర్ ఈ సదస్సును పర్యవేక్షించారు.

లూయిస్ జయంతి వేడుకలు

పాతపట్నం: ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ అని ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకరరావు అన్నారు. ఏరియా పశువుల ఆస్పత్రిలో శుక్రవారం లూయిస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేబిస్ వ్యాధికి టీకాలు కనుక్కోవడంలో పాశ్చర్ కీలకమైన పాత్ర పోషించారన్నారు. పాలను వేడి చేయడం వల్ల చెడు బ్యాక్టీరియా నశింప జేయవచ్చుననే దృక్పథంతో ప్యాశ్చరైజేషన్ అనే పద్ధతిని కనిపెట్టారన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఒడిరి కుమారి, విజయ్ కుమార్, నారాయణ, మోహన్, తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

15 మంది హాజరు

నందిగాం: మండలంలోని మదనాపురం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో అసిస్టెంట్ కుక్‌గా పనిచేయుటకు ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. శుక్రవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించగా 20 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ 15 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఇంటర్వ్యూలను తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, ఎంపిడిఒ టి.రాజారావు, మండల ఎంఇఒ-2 ఎ.చిన్నారావు నిర్వహించారు.

వైసిపివి బూటకపు ధర్నాలు

పలాస: 2014-19 మధ్య విభజిత ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు హయాంలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా మిగులు విద్యుత్ తో విద్యుత్ సంస్కరణల కారణంగా దేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. గత ఐదేళ్లలో ఇష్టారీతిన విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్ల భారం వేసి, విద్యుత్ పంపిణీ సంస్థలకు రూ.80 వేల కోట్లు బకాయిలు పెట్టిన ఘనత జగన్మోహన రెడ్డిదేనన్నారు. గత ప్రభుత్వం పిపిఎలు రద్దు చేసే దుర్మార్గపు ప్రయత్నం చేసి, అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని ఈ దుస్థితి లోకి నెట్టి వేశారన్నారు. వీరి ఆందోళన లు పట్టించుకునే స్థితిలో ప్రజలు లేరని ఒక ప్రకటనలో ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు.

కళా జాతర పోస్టర్ ఆవిష్కరణ

వజ్రపుకొత్తూరు: జానపద సాహిత్య కళావేదిక సౌజన్యంతో సిక్కోలు జానపద కళా జాతరను నిర్వహిస్తున్నట్లు సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక అధ్యక్షుడు రాపాక ధనరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని రాజాం శ్రీ పాలపోలమ్మతల్లి ఆలయం వద్ద జానప కళా జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవరి 12న మండల రాజాం వేదికగా పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ నుంచి ప్రకృతి కవి యోచన, తెలంగాణ నుంచి నల్లగొండ గద్దర్ ఎపి క్రియేటివిటీ అండ్ కల్చరల్ కమిషన్ మాజీ చైర్మన్ వంగపండు ఉష, రంగస్థల కళాకారులు యడ్ల గోపాలరావు, పాటల తూటా ఉదయ్ భాస్కర్, మా టీవీ రేలా రేలా జానకిరావు, రఘు తదితర జనాపద కళాకారులు హాజరువుతున్నందున జిల్లా నలుమూలల నుంచి జనపద కళాకారులు, అభిమానులు, సాహితీ వేతలు తదితరులు కార్యక్రమాని హాజరవుతారన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో సర్పంచ్ పిట్ట గీతారాణి, జోగారావు, మాజీ సర్పంచ్ పి.సాంభమూర్తి, గరుడభద్ర సర్పంచ్ జి.గిరిజ, ఈశ్వరరావు, ఎంపిటిసి పి.రామారావు, గ్రామకమిటీ అధ్యక్షుడు సిహెచ్ రాజశేఖర్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

ఫిబ్రవరి 6 నుంచి 9వ తేదీ వరకు శ్రీకాకుళంలో జరుగనున్న అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు కోరారు. నరసన్నపేటలో లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల లోగో శ్రీకాకుళం రైతాంగ సాయుధ పోరాటం, లైట్‌హౌస్, స్వాతంత్ర్య సమర యోధులు సర్దార్ భగత్ సింగ్, పోరాట పిడికిలితో చేయడం జరిగిందని, ఫిబ్రవరి 6న 26 జిల్లాల నుంచి 5 వేల మంది యువకులతో యువజన ప్రదర్శన, బహిరంగ సభ 7,8,9 తేదీల్లో జరిగే ప్రతినిధుల సభలో 600 మంది యువజన ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. నూతన పరిశ్రమల ఏర్పాటు, స్థానిక యువతకు ఉపాధి, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షణ, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా, విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి నిధులు, కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక నిధుల తదితర అంశాలపై కార్యచరణ రుపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగభూషణం, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎఐవైఎఫ్ నాయకులు

మత్తుకి బానిస కావద్దు

కవిటి : మాట్లాడుతున్న సిఐ చిన్నమనాయుడు

ప్రజాశక్తి- కవిటి

ఇటీవల కాలంలో మాదకద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగి ఎంతో మంది యువత వాటికి ఆకర్షితలవుతున్నట్టు ఇచ్ఛాపురం సిఐ ఎం.చిన్నమనాయుడు తెలిపారు. మండలం జాడుపూడిలో శుక్రవారం సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసైన యువత జీవితాన్ని కోల్పోతుందని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో కవిటి ఎస్ఐ రవివర్మ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం : మండలంలోని తెంబూరులో ఎస్ఐ బి.లావణ్య ఆధ్వర్యంలో మత్తుపదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో తెంబూరు సర్పంచ్ బెనియ వెంకటరమణ, వైస్ సర్పంచ్ ఈశ్వరరావు, బోయిన చంద్రమౌళి పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని రాజోలు సిఐ నరేష్ కుమార్ అన్నారు. పొన్నమండలో యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కెల్లి శ్రీరాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై తనిఖీ

ప్రజాశక్తి- ఆమదాలవలస

జోరుగా సాగుతున్న గంజాయి అక్రమ రవాణాపై ఎస్ఐ కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. శుక్రవారం పట్టణంలో డాగ్‌స్క్వాడ్‌తో రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల లగేజీ బ్యాగులతో పాటు కొన్ని రైళ్లలో కూడా పోలీసుల తనిఖీలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని ప్రధాన రహదారిలో ఆర్‌టిసి బస్సులు, వివిధ వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పొందూరు : దుకాణాల్లో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు

పొందూరు: గంజాయి, మత్తు పదార్థాల రవాణాపై స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పొందూరు మహరాజా మార్కెట్‌లో డాగ్‌స్క్వాడ్‌తో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.

ఆంపురం వద్ద ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ టవర్

మూగబోతున్న సెల్ టవర్లు

మెళియాపుట్టి: మారుమూల ప్రాంతాల్లో సెల్‌సిగ్నల్ అందించేందుకు ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ సెల్‌టవర్లు సిగ్నల్స్ అందించలేక పోతున్నాయి. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. సెల్‌టవర్లకు విద్యుత్ సౌకర్యం కాకుండా సోలార్ సిస్టంతో పనిచేసేలా ఏర్పాటు చేశారు. అయితే తరచూ తుపాన్లు కారణంగా పొడి వాతావరణం లేకపోవడంతో సోలార్ సిస్టం పనిచేయక సెల్‌టవర్ పని చేయక సిగ్నల్ అందడం లేదు. అత్యవసర సమయాల్లో వినియోగదారులు వేరే నెట్‌వర్క్‌పై ఆధారపడాల్సి వస్తుంది. ఆంపురం, బందపల్లి, చీడిపాలెం తదితర ప్రాంతాల్లో సెల్‌టవర్లకు ఈ సమస్య వెంటాడుతుంది. సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న ఎంఇఒ శాంతారావు

పరీక్షా పే చర్చపై అవగాహన

నరసన్నపేట: విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిఏటా 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొనాలని స్థానిక ఎంఇఒ యు. శాంతారావు అన్నారు. శుక్రవారం స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల ఒత్తిడి నుంచి దూరం చేసే చర్చ నిర్వహిస్తారని, ఇందులో పాల్గొనేవారు నేరుగా ప్రధానమంత్రితో మాట్లాడి, ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్, వమ్మరవల్లి డైట్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వెబ్ సిరీస్ ప్రారంభం

కోటబొమ్మాళి: మండలం కన్నేవలసకు చెందిన కాళ్ల అర్జున్ కథ, దర్శకత్వం వహించిన మర్రిఊడ వెబ్‌సిరీస్‌ను రావివలస ఎండల మల్లిఖార్జున స్వామి ఆలయంలో ముహూర్తం షాట్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ మర్రిఊడ వెబ్‌సిరీస్ పిజె ప్రొడక్షన్ ఆధ్వర్యంలో జరుగుతుందని, దీనికి నిర్మాతగా పంగ త్రినాథ్, డిఒపి రాజేష్, మెడిశెట్టి, సంగీతం తరుణ్ రంగప్రతాప్‌లు తదితరులు ఉన్నారని, ఇందులో నటించే నటినటులు శ్రీకాకుళంకు చెందిన వారు ఉన్నారన్నారు. షూటింగ్ మొత్తం శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురంలో జరుగుతుందన్నారు.